ప్రతి అక్షరం - ప్రజల కోసం
రోమింగ్ న్యూస్
తెలుగు దినపత్రిక
మంగళవారం
18 ఫిబ్రవరి
2025





# గుట్టలో వైభవంగా మహాకుంభ సంప్రోక్షణ



**పొరపాట్లకు తావులేకుండా ఏర్పాట్లు చేయండి: కమిషనర్ శ్రీధర్**

**సామాన్య భక్తులకు ఇబ్బందులు కలగకుండా వీఐపీలకు ఏర్పాట్లు చేయాలని ఆదేశం**

**ఉత్సవాల నిర్వహణ, భద్రతపై స్పెషల్ ఫోకస్ పెట్టండి**

**రాష్ట్ర దేవాదాయ శాఖ కమిషనర్ శ్రీధర్**

**మహాకుంభ సంప్రోక్షణ ఉత్సవాలపై గుట్టలో రివ్యూ నిర్వహించిన ఎండోమెంట్ కమిషనర్ శ్రీధర్**

యాదగిరిగుట్ట, రోమింగ్ న్యూస్:

యాదగిరిగుట్ట శ్రీలక్ష్మీనరసింహస్వామి గర్భగుడి దివ్యవిమాన గోపురానికి స్వర్ణతాపడం బిగింపు పనులు కంప్లీట్ కావడంతో.. ఈ నెల 19 నుండి 23 వరకు చేపట్టనున్న పంచకుండాత్మక మహాకుంభాభిషేక సంప్రోక్షణ మహొత్సవాలను వైభవంగా నిర్వహించడానికి ఏర్పాట్లు స్పీడ్ గా జరుగుతున్నాయని ఎండోమెంట్ కమిషనర్ శ్రీధర్ తెలిపారు. ఉత్సవాల నిర్వహణపై యాదగిరిగుట్ట ఆలయ సమావేశ మందిరంలో కలెక్టర్ హనుమంతరావు, అడిషనల్ కలెక్టర్ వీరారెడ్డి, ఆలయ ఈవో భాస్కర్ రావుతో కలిసి.. అన్ని శాఖల ఉన్నతాధికారులతో సోమవారం ఆయన రివ్యూ నిర్వహించారు. జరుగుతున్న ఏర్పాట్లు, చేయాల్సిన పనులు, కల్పించాల్సిన భద్రతపై మూడు గంటల పాటు సుధీర్ఘంగా సమీక్ష చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మహాకుంభ సంప్రోక్షణ కోసం ఆయా శాఖలకు కేటాయించిన పనులను సంబంధిత అధికారులు వెంటనే పూర్తి చేయాలని ఆదేశించారు. ఎలక్షన్ కమిషన్ అనుమతిస్తే ఉత్సవాలకు సీఎం రేవంత్ రెడ్డి సహా డిప్యూటీ సీఎం, అసెంబ్లీ స్పీకర్, మండలి చైర్మన్, మంత్రులు, జిల్లా ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు రానున్న నేపథ్యంలో.. ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలని, భద్రత కూడా అదేస్థాయిలో ఉండాలన్నారు. ఇక వీఐపీలకు కోసం ఏర్పాట్లతో సామాన్య భక్తులకు ఇబ్బందులు ఎదురుకాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఐదు రోజుల పాటు జరిగే ఉత్సవాలలో పాల్గొనడానికి రాష్ట్ర నలుమూలల నుండి భక్తులు అధిక సంఖ్యలో తరలివస్తారని, అందుకనుగుణంగా మౌలిక సదుపాయాల కల్పన, టాయిలెట్స్, వాష్ రూమ్స్, తాగునీటి సౌకర్యాలు అందుబాటులో ఉంచాలని సూచించారు. ముఖ్యంగా ప్రొటోకాల్ సమస్యలు ఉత్పన్నం కాకుండా అధికారులు జాగ్రత్తగా వ్యవహరించాలని ఆదేశించారు. ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా ఏర్పాట్లు, సదుపాయాలు, సౌకర్యాలు, భద్రతాపరమైన చర్యలు చేపట్టాలన్నారు. అన్ని శాఖల అధికారులు ఒకరికొకరు సమన్వయం చేసుకుని ఎలాంటి అవాంఛిత ఘటనలు తలెత్తకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.

## ఉత్సవాల నిర్వహణ, భద్రతపై స్పెషల్ ఫోకస్ పెట్టండి

ఐదు రోజుల పాటు జరిగే ఉత్సవాల సందర్భంగా.. ఉత్సవాల నిర్వహణలో ఆటంకాలు, అవరోధాలు, భద్రత విషయంలో పొరపాట్లు జరగకుండా జాగ్రత్త చర్యలు చేపట్టాలని దేవాదాయ శాఖ కమిషనర్ శ్రీధర్ సూచించారు. పూజల నిర్వహణ అనేది భక్తుల మనోభావాలకు సంబంధించిన విషయం కావడంతో.. నిర్వహణలో ఆలయ ఆఫీసర్లు మరింత ఫోకస్ గా ఉండాలన్నారు. భారీగా భక్తులు రానున్న కారణంగా ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకుని వాహనాల పార్కింగ్ విషయంలో జాగ్రత్తలు చేపట్టాలన్నారు. ఇక ఎమర్జెన్సీ సేవలను నిత్యం అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని, అవసరమైన మందులను అందుబాటులో పెట్టుకోవాలని సూచించారు. భక్తుల భాగస్వామ్యంతో ఉత్సవాలు ప్రశాంతంగా ముగిసేలా అధికారులు సమన్వయంతో పని చేయాలని ఆదేశించారు. అనంతరం ఆలయ పరిసరాలను పరిశీలించి పలు సూచనలు చేశారు. కొండపైన కమాన్ కు కలర్ వేసి లైటింగ్ ఏర్పాటు చేయాలని ఆలయ ఆఫీసర్లకు సూచించారు.

ఈ కార్యక్రమంలో జెడ్పీ సీఈవో శోభారాణి, భువనగిరి ఆర్డీవో కృష్ణారెడ్డి, చౌటుప్పల్ ఆర్డీవో శేఖర్ రెడ్డి, యాదగిరిగుట్ట ఏసీపీ రమేష్ కుమార్, తహశీల్దార్ దేశ్యానాయక్, ఎంపీడీవో నవీన్ కుమార్, మున్సిపల్ కమిషనర్, అన్ని శాఖల సంబంధిత జిల్లా అధికారులు పాల్గొన్నారు.





## గుట్టలో మహా కుంభ సంప్రోక్షణకు ఊపందుకున్న ఏర్పాట్లు

**సంప్రోక్షణ విజయవంతం కోసం కసరత్తు**

**దర్శనాలు నిలిపేసి ఆలయాన్ని శుద్ధి చేసిన సిబ్బంది**

**స్పీడ్ గా జరుగుతున్న స్వర్ణతాపడం ఫినిషింగ్, యాగశాల పనులు**

**ఈ నెల 19 నుండి 23 వరకు 'పంచకుండాత్మక మహాకుంభాభిషేక సంప్రోక్షణ'**



యాదగిరిగుట్ట, రోమింగ్ న్యూస్: యాదగిరిగుట్ట శ్రీలక్ష్మీనరసింహస్వామి దేవస్థానంలో 'పంచకుండాత్మక మహాకుంభాభిషేక సంప్రోక్షణ' ప్రతిష్టా మహొత్సవాల కోసం పనులు శరవేగంగా జరుగుతున్నాయి. ఈ నెల 19 నుండి 23 వరకు ఐదు రోజుల పాటు పంచకుండాత్మక మహాకుంభాభిషేక సంప్రోక్షణ మహొత్సవాలు జరగనున్నాయి. ఇందులో భాగంగా ఇప్పటికే దివ్యవిమాన గోపురానికి స్వర్ణతాపడం బిగింపు పనులు పూర్తయి ఫినిషింగ్ పనులు జరుగుతుండగా.. ప్రధానాలయానికి ఈశాన్యంలో కంప్లీట్ అయిన యాగశాలకు తుది మెరుగులు దిద్దుతున్నారు. ఈ యాగశాలలో ఐదు రోజుల పాటు 'పంచకుండాత్మక సుదర్శన నృసింహ యాగం' నిర్వహించడానికి ఏర్పాట్లు చేశారు. యాగశాలకు నాలుగు దిక్కులు(మార్గాలు), ఐదు కుండలాలు ఏర్పాటు చేశారు. యజ్ఞగుండాలు కాల్చడానికి మోదుగుకర్రలు అందుబాటులో ఉంచారు. కోతుల బెడద నుండి ఆటంకాలు ఎదురవకుండా యాగశాలను మొత్తం ప్రత్యేకమైన నెట్ తో రక్షణ ఏర్పాటు చేశారు.

**ఉత్సవాల కోసం ఆలయం శుద్ధి**

యాదగిరిగుట్ట క్షేత్రంలో రేపటి నుండి ఉత్సవాలు షురూ కానున్న నేపథ్యంలో.. సోమవారం ఆలయంలో తిరుమంజన కార్యక్రమం చేపట్టారు. మధ్యాహ్నం ఒంటిగంట నుండి సాయంత్రం 3:30 గంటల వరకు.. రెండున్నర గంటల పాటు ఆలయాన్ని మూసివేసి శుద్ధి చేశారు. ప్రధానాలయం, గర్భగుడి, ఉపాలయాలు, ప్రాకారాలు, బాహ్య, అంతర మాడవీధులు, అష్టభుజి ప్రాకార మండపాలను నీటితో కడిగి శుద్ధి చేశారు. ఆలయ ఈవో భాస్కర్ రావు కూడా గర్భగుడి ప్రధానాలయ ముఖ మంటపాన్ని స్వయంగా శుద్ధి చేశారు. సప్తగోపుర సముదాయమైన ప్రధానాలయాన్ని నీటితో కడిగి ఉత్సవాలకు సిద్ధం చేశారు. అనంతరం తిరుమంజనంలో భాగంగా ప్రత్యేక పూజలు చేసి ఆలయాన్ని తెరిచి స్వామివారి దర్శనానికి భక్తులను అనుమతించారు.

# మహాకుంభ సంప్రోక్షణ సక్సెస్ కు ఎండోమెంట్ కమిషనర్ కసరత్తు

**పొరపాట్లకు తావులేకుండా ఏర్పాట్లు చేయాలి: కమిషనర్ శ్రీధర్**


**సామాన్య భక్తులకు ఇబ్బందులు కలగకుండా వీఐపీలకు ఏర్పాట్లు చేయాలని ఆదేశం**

**ఉత్సవాల నిర్వహణ, భద్రతపై స్పెషల్ ఫోకస్ పెట్టండి**

**రాష్ట్ర దేవాదాయ శాఖ కమిషనర్ శ్రీధర్**

**మహాకుంభ సంప్రోక్షణ ఉత్సవాలపై గుట్టలో రివ్యూ నిర్వహించిన ఎండోమెంట్ కమిషనర్ శ్రీధర్**





యాదగిరిగుట్ట, రోమింగ్ న్యూస్:

యాదగిరిగుట్ట శ్రీలక్ష్మీనరసింహస్వామి గర్భగుడి దివ్యవిమాన గోపురానికి స్వర్ణతాపడం బిగింపు పనులు కంప్లీట్ కావడంతో.. ఈ నెల 19 నుండి 23 వరకు చేపట్టనున్న పంచకుండాత్మక మహాకుంభాభిషేక సంప్రోక్షణ మహొత్సవాలను వైభవంగా నిర్వహించడానికి ఏర్పాట్లు స్పీడ్ గా జరుగుతున్నాయని ఎండోమెంట్ కమిషనర్ శ్రీధర్ తెలిపారు. ఉత్సవాల నిర్వహణపై యాదగిరిగుట్ట ఆలయ సమావేశ మందిరంలో కలెక్టర్ హనుమంతరావు, అడిషనల్ కలెక్టర్ వీరారెడ్డి, ఆలయ ఈవో భాస్కర్ రావుతో కలిసి.. అన్ని శాఖల ఉన్నతాధికారులతో సోమవారం ఆయన రివ్యూ నిర్వహించారు. జరుగుతున్న ఏర్పాట్లు, చేయాల్సిన పనులు, కల్పించాల్సిన భద్రతపై మూడు గంటల పాటు సుధీర్ఘంగా సమీక్ష చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మహాకుంభ సంప్రోక్షణ కోసం ఆయా శాఖలకు కేటాయించిన పనులను సంబంధిత అధికారులు వెంటనే పూర్తి చేయాలని ఆదేశించారు. ఎలక్షన్ కమిషన్ అనుమతిస్తే ఉత్సవాలకు సీఎం రేవంత్ రెడ్డి సహా డిప్యూటీ సీఎం, అసెంబ్లీ స్పీకర్, మండలి చైర్మన్, మంత్రులు, జిల్లా ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు రానున్న నేపథ్యంలో.. ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలని, భద్రత కూడా అదేస్థాయిలో ఉండాలన్నారు. ఇక వీఐపీలకు కోసం ఏర్పాట్లతో సామాన్య భక్తులకు ఇబ్బందులు ఎదురుకాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఐదు రోజుల పాటు జరిగే ఉత్సవాలలో పాల్గొనడానికి రాష్ట్ర నలుమూలల నుండి భక్తులు అధిక సంఖ్యలో తరలివస్తారని, అందుకనుగుణంగా మౌలిక సదుపాయాల కల్పన, టాయిలెట్స్, వాష్ రూమ్స్, తాగునీటి సౌకర్యాలు అందుబాటులో ఉంచాలని సూచించారు. ముఖ్యంగా ప్రొటోకాల్ సమస్యలు ఉత్పన్నం కాకుండా అధికారులు జాగ్రత్తగా వ్యవహరించాలని ఆదేశించారు. ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా ఏర్పాట్లు, సదుపాయాలు, సౌకర్యాలు, భద్రతాపరమైన చర్యలు చేపట్టాలన్నారు. అన్ని శాఖల అధికారులు ఒకరికొకరు సమన్వయం చేసుకుని ఎలాంటి అవాంఛిత ఘటనలు తలెత్తకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.

## ఉత్సవాల నిర్వహణ, భద్రతపై స్పెషల్ ఫోకస్ పెట్టండి

ఐదు రోజుల పాటు జరిగే ఉత్సవాల సందర్భంగా.. ఉత్సవాల నిర్వహణలో ఆటంకాలు, అవరోధాలు, భద్రత విషయంలో పొరపాట్లు జరగకుండా జాగ్రత్త చర్యలు చేపట్టాలని దేవాదాయ శాఖ కమిషనర్ శ్రీధర్ సూచించారు. పూజల నిర్వహణ అనేది భక్తుల మనోభావాలకు సంబంధించిన విషయం కావడంతో.. నిర్వహణలో ఆలయ ఆఫీసర్లు మరింత ఫోకస్ గా ఉండాలన్నారు. భారీగా భక్తులు రానున్న కారణంగా ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకుని వాహనాల పార్కింగ్ విషయంలో జాగ్రత్తలు చేపట్టాలన్నారు. ఇక ఎమర్జెన్సీ సేవలను నిత్యం అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని, అవసరమైన మందులను అందుబాటులో పెట్టుకోవాలని సూచించారు. భక్తుల భాగస్వామ్యంతో ఉత్సవాలు ప్రశాంతంగా ముగిసేలా అధికారులు సమన్వయంతో పని చేయాలని ఆదేశించారు. అనంతరం ఆలయ పరిసరాలను పరిశీలించి పలు సూచనలు చేశారు. కొండపైన కమాన్ కు కలర్ వేసి లైటింగ్ ఏర్పాటు చేయాలని ఆలయ ఆఫీసర్లకు సూచించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ సీఈవో శోభారాణి, భువనగిరి ఆర్డీవో కృష్ణారెడ్డి, చౌటుప్పల్ ఆర్డీవో శేఖర్ రెడ్డి, యాదగిరిగుట్ట ఏసీపీ రమేష్ కుమార్, తహశీల్దార్ దేశ్యానాయక్, ఎంపీడీవో నవీన్ కుమార్, మున్సిపల్ కమిషనర్, అన్ని శాఖల సంబంధిత జిల్లా అధికారులు పాల్గొన్నారు.

